# ఆశాజనకంగా వరి సాగు

- సాగర్ నియోజకవర్గంలో 96వేల ఎకరాల్లో సాగు
- వర్షాలతో పంటలకు భరోసా
- దిగుబడులు పెరుగుతాయని ఆశిస్తున్న అన్నదాతలు



అనుముల మండల శివారులో సాగైన వరి

**హాలియా :** వరుణుడు కరుణించడంతో ఖరీఫ్‌కు భరోసా లభించింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరి సాగు రైతుల ఆశలను సజీవంగా ఉంచాయి. పంటలు బాగుండడంతో దిగుబడులు పెరుగుతాయని అన్నదాతలు ఆశిస్తున్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో వర్షాకాలం సీజన్ ఆరంభమైన తర్వాత తొలకరి జల్లులే తప్ప భారీ వర్షాలు కురవకపోవడంతో రైతులు పంటల సాగుపై అయోమయానికి గురయ్యారు. కొందరు రైతులు ధైర్యం చేసి బోరుబావుల కింద పంటలు సాగుచేయగా, మరికొందరు ఆచితూచి అడుగులు వేశారు. జూలై నెలలో ఒకటి రెండు పెద్ద వర్షాలు కురిశాయి. దీంతో మరి కొందరు రైతులు బోర్ల కింద వరినాట్లు వేశారు. ఆ తరువాత సాధరణ వర్షపాతం కూడా నమోదు కాకపోవడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. ఆగస్టులో ఎగువన కురిసిన భారీ వర్షాలతో నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద వచ్చి చేరడంతో సాగర్ ప్రాజెక్టు జలకళను సంతరించుకుంది. ఇంతకాలం ఆందోళనలో ఉన్న వరి రైతులు ఊపిరి పీల్చుకున్నారు. సాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఈ వానాకాలం సీజన్‌లో 96వేల ఎకరాల్లో వరి సాగైందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. నియోజకవర్గంలో అక్కడక్కడ వరికి కొంత మేర తెగుళ్ల సోకినా..మిగిలిన చోట్ల పంట బాగుడడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**ఆదుకున్న తుపానులు..**

ఇటీవల కురిసిన తుపాన్ ప్రభావంతో నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు జలకళ సంతరించుకున్నాయి. వాగులు పొంగి ప్రవహించాయి. దీంతో భూగర్భ జలాలు వృద్ధి చెందడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. భారీ వర్షాలతో వాగులు, వంకలు అలుగుపోశాయి. చెరువులు, కుంటలు నిండు కుండల్లా మారడంతో భూగర్భజలాలు కూడా వృద్ధి చెందుతున్నాయి. దీంతో ఈ ఏడాది ఖరీఫ్‌తో పాటు యాసంగిపైనా రైతులకు భరోసా ఏర్పడింది.

**దిగుబడి పెరిగితే సిరి..**

సాగర్ నియోజకవర్గ పరిధిలో 96వేల ఎకరాల్లో వరి కాగా, 97వేల పత్తి ఎకరాల్లో సాగు చేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులుపంట చేతికందేదాకా ఉంటే దిగుబడి గతంలో కన్నా మెరుగ్గా ఉంటుందని పేర్కొంటున్నారు.

## కమ్యూనిస్టుల పోరాటంతోనే నైజాం నుంచి విముక్తి



సాయుధ పోరాట వారోత్సవాల్లో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి

**చందంపేట :** కమ్యూనిస్టులు చేసిన తెలంగాణ సాయుధ పోరాటం నైజాంను తరిమికొట్టి ప్రజల స్వేచ్ఛ స్వాతంత్ర్యలను అందించిందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 11 నుంచి 17వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు సీపీఐ చందంపేట మండల సమితి ఆధ్వర్యంలో ముడుదండ్ల గ్రామంలో నిర్వహించిన ర్యాలీ, సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ విలీన దినోత్సవం పై కేంద్ర ప్రభుత్వం కపట నాటకాలు ఆడుతోందన్నారు. అంతకుముందు సాయుధ పోరాట యోధుల విగ్రహాలకు, ప్రజా పోరాటంలో భాగస్వాములై అమరులైన అమరుల స్మారక స్థూపాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్యనాయక్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటరమణ, మండల కార్యదర్శి వెంకటయ్య, నాయకులు ఎండి. దేప సుదర్శన్‌రెడ్డి, ఎండి.మైనొద్దీన్, శ్రీరామదాసు కనకాచారి పాల్గొన్నారు.

### క్లుప్తంగా

## టీపీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షలు



పీసీసీ అధ్యక్షుడికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వెంకటేశ్వర్లు, హరిశంకర్

**త్రిపురారం :** నూతన పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన బొమ్మ మహేశ్‌గౌడ్‌ను ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దుగ్గెపల్లి గ్రామానికి చెందిన పొలగాని వెంకటేశ్వర్లు గౌడ్, హరి శంకర్ గౌడ్, జెడిగిఆర్ శ్రీనివాస్ గౌడ్‌లు మహేశ్ కుమార్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు.

## ఆటో డ్రైవర్స్ యూనియన్ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన యూనియన్ సభ్యులు

**మిర్యాలగూడ టౌన్ :** మిర్యాలగూడ పట్టణంలోని డీ మార్ట్ షాపింగ్ మాల్ వద్దగల ఆటో డ్రైవర్స్ యూనియన్ ఎన్నిక ఆదివారం స్థానికంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక బెజవాడ ప్రశాంత్, చిలక విజయ్ మధ్య పోటీ జరిగింది. ఈ ఎన్నికల్లో మొత్తం 31 మంది కాగా వీటిలో 30 ఓట్లు పోలయ్యాయి. ఈ పోటీలో 17 ఓట్లు బెజవాడ ప్రశాంత్‌కు రాగా 13 ఓట్లు చిలక విజయ్‌కి రావడంతో బెజవాడ ప్రశాంత్ గెలుపొందినట్లు బీఆర్‌టీయూ తెలంగాణ ఆటో మోటార్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మహ్మద్ నాజర్ అలి మీర్జా, జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఫర్వేజ్‌లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తదితరులున్నారు.

## విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి



మృతిచెందిన పాడి గేదె

**వేములపల్లి (మాడుగులపల్లి):** విద్యుదాఘాతంతో పాడి గేదె మృతిచెందిన ఘటన మాడుగులపల్లి మండలంలోని కొత్తగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. బాధిత రైతు కొండ ఎల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం రోజుమాదిరిగా గేదె చెరువు సమీపంలో మేస్తుండగా విద్యుత్ మోటార్ల తీగలు గేదెకు తగలడంతో ఒక్కసారిగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాయి. ఆ గేదెల విలువ సుమారు రూ.70వేలు ఉంటుందని తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన తనకు ప్రభుత్వం తగిన ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నారు.

## సీతారాం ఏచూరి స్ఫూర్తితో ఉద్యమించాలి



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

**మిర్యాలగూడ అర్బన్ :** సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ అన్నారు. ఆదివారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం ఆ కమిటీ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీతారాం ఏచూరి మరణం విద్యార్థి, వామపక్ష ఉద్యమాలకు తీరని లోటన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదానాయక్, రమావత్ లక్ష్మణ్‌నాయక్, వెంకటేష్, రమేష్, రవీందర్, జగన్, వీరన్న, చందు, నవదీప్, రాములు తదితరులున్నారు.

## విద్యతోనే సమాజంలో గుర్తింపు



మాట్లాడుతున్న పల్‌రెడ్డి శాంతిరెడ్డి

**హాలియా :** విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని పల్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ శాంతిరెడ్డి అన్నారు. ఆ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల అభ్యాసికుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి పేద విద్యార్థికి అక్షరజ్ఞానాన్ని అందించాలనే లక్ష్యంతో పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాగర్ నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతల్లో ఉన్న పేద పిల్లలకు ఉచిత విద్యను అందించి వారి బంగారు భవిష్యత్‌ను తీర్చిదిద్దడానికి పల్‌రెడ్డి ఫౌండేషన్ ఎంతో కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పల్‌రెడ్డి ఫౌండేషన్ ప్రొఫెసర్లు యాదగిరిరెడ్డి, ప్రాజెక్టు డైరెక్టర్ పల్‌రెడ్డి నరసింహారెడ్డి, వివిధ మండలాల కోఆర్డినేటర్లు సునిత, రమేష్ రెడ్డి, రిజ్వాన్ బాబా, శేఖర్, అభ్యాసకులు పాల్గొన్నారు.

## గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేత

**నాగార్జునసాగర్ :** మహాలక్ష్మి పథకం కింద మంజూరైన గ్యాససబ్సిడీకి సంబంధించిన ధ్రువీకరణపత్రాలను ఆదివారం లబ్ధిదారులకు మున్సిపల్ అధికారుల, కౌన్సిలర్లు అందజేశారు. హిల్‌కాలనీలో 415మందికి, పైలాన్‌కాలనీలో 194మందికి మొత్తం 610మందికి మంజూరైనట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ మిత్ర గ్యాస్ ఏజెన్సీ ఈట వెంకటయ్య, వార్డు ఆఫీసర్ నిరంజన్, కౌన్సిలర్లు, రమేశ్‌జీ, మహేశ్, విక్రం తదితరులు ఉన్నారు.



సబ్సిడీ పత్రాలు అందజేస్తున్న మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు

## రక్తదాన శిబిరం

**రామగిరి(నల్లగొండ):** మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ డీఎస్పీ కె. శివరాంరెడ్డి హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నల్లగొండ పట్టణ వన్ టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐ సురేష్, సీపీఎం నాయకుడు ఎండీ హాశం, బీఆర్ఎస్ మైనార్టీ లీడర్ ఎస్‌డీ జాఫర్, మిలాద్ కమిటీ ప్రెసిడెంట్ ఎండీ మసిఉద్దీన్, మిలాద్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ హబీబ్ మొహమ్మద్, సెక్రటరీ ఎండీ హబీబ్ ఉద్దీన, ఎండీ అహ్మద్, ఫసియుద్దీన్, అహ్మద్ ఇమ్రాన్, షేక్ అహ్మద్, సమియుద్దీన్, రమేష్, జయబాబు, తబ్రేజ్, జునేత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడి నిమజ్జనానికి సర్వం సిద్ధం

- చెరువులు, జలాశయాలు, కాల్వల వద్ద బారికేడ్లు, క్రేన్ల ఏర్పాటు
- ఏర్పాట్లను పరిశీలించిన పోలీసు, అధికారులు, ప్రజాప్రతినిధులు



దేవరకొండ : కొండభీమనపల్లి చెరువు వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న డీఎస్పీ



అలీనగర్ వద్ద నిమజ్జన కేంద్రాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ రామదుర్గారెడ్డి, ఎస్ఐ సతీష్‌రెడ్డి

**హాలియా:** తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథులను సోమవారం నిమజ్జనం చేయనున్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని అలీనగర్ (14వ మైలు రాయి) వద్ద సాగర్ ఎడమ కాలువలో గణనాథుల విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వందలాది మంది భక్తజనం వేడుకలకు తరలిరానున్న దృష్ట్యా కట్టుదిట్టమైన పోలీసులు భద్రత కల్పిస్తున్నారు. అలీనగర్ నిమజ్జన ప్రాంతం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, రెవెన్యూ అధికారులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జన కేంద్రం వద్ద శానిటేషన్ సిబ్బందితో పాటు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా జనరేటర్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లను ఆదివారం హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ సలహాదారు యడవెల్లి నరేందర్‌రెడ్డి, కమిషనర్ రామ దుర్గారెడ్డి, ఎస్ఐ సతీష్‌రెడ్డి సందర్శించారు. నిమజ్జన కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.

**ఏర్పాట్లు పరిశీలన**

**దేవరకొండ :** గణేశ్ నవరాత్రి ఉత్సవాల ముగింపు నేపథ్యంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లను ఆదివారం దేవరకొండ డీఎస్పీ గిరిబాబు పరిశీలించారు. మండల పరిధిలోని కొండభీమనపల్లి చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించి ఆయా శాఖల అధికారులకు ఆయన పలు సూచనలిచ్చారు. మున్సిపల్, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. గణేశ్ శోభాయాత్ర నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్‌శాఖ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఆయా గణేశ్ మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.ఆయన వెంట సీఐ నర్సింహులు ఉన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

**పెద్దవూర:** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రదేశాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సాగర్ సీఐ భీషన్న అన్నారు. మంగళవారం రాత్రి ఆయన మండలంలోని దయ్యాలగండి వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. గతంలో నాగార్జున సాగర్ డ్యాం దిగువన ఆంధ్రా-తెలంగాణ కలిపే వంతెన వద్ద నిమజ్జనం చేసేవారని తెలిపారు. భద్రతా దృష్ట్యా ఈసారి దయ్యాలగండి వద్ద నిమజ్జన పాయింట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిమజ్జన ప్రదేశం నాగార్జునసాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారి వెంట ఉండటంతో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా తగిన భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. వాహనాలకు తగిన పార్కింగ్‌ను, నిమజ్జనానికి తగినన్ని క్రేన్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమ్మక్క-సారలమ్మ దేవాలయం సమీపంలోని దయ్యాలగండి పుష్కరఘాట్ వద్దకు తీసుకువచ్చి నిమజ్జనం చేయాలని సూచించారు. ఆయన వెంట ఎస్ఐ పి.వీరబాబు, ఆర్ఐ దండ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**శాంతియుతంగా శోభాయాత్ర జరుపుకోవాలి**

**కొండమల్లేపల్లి :** గణనాథుల శోభాయాత్రను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కొండమల్లేపల్లి సీఐ ధనుంజ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలను కోరారు. శనివారం రాత్రి స్థానిక భరత్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపం వద్ద కొండమల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తితో కలిసి సీఐ పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడారు. గణనాథులను పీఏపల్లి మండలం అజ్మాపురం గ్రామం సమీపంలోని సాగర్ వెనుక జలాల్లో నిమజ్జనం చేయాలని సూచించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి, యుగేందర్‌రెడ్డి, వేమన్ రెడ్డి, సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, ఎర్రమద గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకటయ్య పాల్గొన్నారు.

**చందంపేట :** నేరెడుగొమ్ము మండలంలోని పెద్దమునిగల్ గ్రామంలోని పుష్కర ఘాట్ వద్ద గణేశ్ నిమజ్జనానికి ఏర్పాట్లు చేసినట్లు సతీష్ తెలిపారు. నిమజ్జన ప్రాంతానికి చిన్న పిల్లలను, వృద్ధులను తీసుకు రావద్దని సూచించారు. క్రెయిన్ సాయంతో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.



హాలియా : అలీనగర్ వద్ద నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన బారికేడ్లు



వినాయక విగ్రహాల నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న సీఐ భీషన్న



కొండమల్లేపల్లి : మాట్లాడుతున్న సీఐ ధనుంజయ

## విఘ్నేశ్వరుడి మండపాల వద్ద పూజలు, అన్నదానం



మిర్యాలగూడ టౌన్ : అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్ పత్తిపాటి సంజాతనవాబు



పెద్దవూర : పూజలు చేస్తున్న లింగారెడ్డి, తదితరులు

**మిర్యాలగూడ టౌన్ :** పట్టణంలోని ముత్తిరెడ్డికుంటలోని సంతోషిమాత టెంపుల్‌లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఏర్పాటు చేసిన మహాఅన్నదానం కార్యక్రమాన్ని కౌన్సిలర్ పత్తిపాటి సంజాతనవాబు ప్రారంభించారు. పట్టణంలోని 35వ వార్డు గాంధీనగర్‌లో రిటైర్డ్ ఏఈవో దైద కృష్ణయ్య జ్ఞాపకార్థగా విఘ్నేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంను ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దైద సత్యం మాదిగ ప్రారంభించారు. షాబునగర్‌లో బంటు గిరి బ్రదర్స్ ఆధ్వర్యంలో 18వ వార్షికోత్సవం సందర్భంగా హనుమాన్ యూత్ ఏర్పాటు చేసిన మహాఅన్నదాన కార్యక్రమంను మిర్యాలగూడ డీఎస్పీ ప్రారంభించారు. ముందుంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు.

**వేములపల్లి (మాడులపల్లి):** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాడులపల్లి మండలంలోని ఇసుకబావిగూడెం గ్రామంలో వినాయక మండపం వద్ద ఆదివారం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నిమ్మల గోవిందమ్మ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.



మిర్యాలగూడ టౌన్ : షాబునగర్‌లో పూజలు చేస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు



మిర్యాలగూడ టౌన్ : అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దైద సత్యం, తదితరులు

**హాలియా :** పట్టణంలోని పలు వీధుల్లో నిర్వహిస్తున్న గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం 4, 5వ వార్డులో ఎస్ఆర్ యూత్ సాయి నగర్ వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి ప్రారంభించారు.

**పెద్దవూర :** మండల కేంద్రంలోని హనుమాన్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహానికి మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రంగప్ప కాలనీ, హనుమాన్ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు.

**గుర్రంపోడు :** మండలకేంద్రంలోని నాంపల్లి రోడ్డులోని భజరంగ్ దళ్, గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శోభాయాత్ర ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. లడ్డూ వేలంలో రూ.56 వేల రూపాయలకు వద్దగోని రాంబాబు-సంధ్యారాణి దంపతులు దక్కించుకున్నారు. కలశంను వెంకటేశ్వర్లు గౌడ్- భార్గవి దంపతులు రూ.30 వేలకు దక్కించుకున్నారు.



హాలియా : అన్నదానం ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి



వేములపల్లి : అన్నదానంలో పాల్గొన్న భక్తులు



గుర్రంపోడు : శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

## విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం



ప్రతిభ పురస్కారాలతో విద్యార్థులు

**నల్లగొండ టౌన్:** చదువులో రాణిస్తున్న పద్మశాలి విద్యార్థులకు ఎన్ఆర్ఆర్ వెంకటపతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నగదు బహుమతులు అందజేయడం అభినందనీయమని కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మెడికల్ అసోసియేషన్ వెంకటపతి భవన్‌లో నిర్వహించిన ట్రస్టు వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం 12 మంది పద్మశాలి విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున నగదు బహుమతులు అందజేశారు. ట్రస్ట్ చైర్మన్, వ్యవస్థాపకుడు ఎస్.వెంకటపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పోశం రఘుపతి, చిలివేరు చంద్రయ్య, మిరియాల యాదగిరి, సోమయ్య, దుడుకు లక్ష్మీనారాయణ, సిరిప్రోలు రాధాకృష్ణ, నగేష్, లక్ష్మి, అనురాధ, తిరందాస్ సంతోష్ కుమార్, భిక్షమయ్య, వలకీర్తి శ్రీనివాస్, కర్నాటి మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## గుంతలమయంగా రోడ్డు



డొక్కలబాయితండాకు వెళ్లే రోడ్డుపై గుంతలో నిలిసిన వర్షపు నీరు

**అడవిదేవులపల్లి :** అడవిదేవులపల్లి నుంచి డొక్కలబాయితండాకు వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డు చాలా చోట్ల భారీ గుంతలు పడి తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వర్షాలు వచ్చాయంటే ప్రతిసారి గుంతల్లో నీళ్ల నిండి ఉండటంతో గుంతలు పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అడవిదేవులపల్లి నుంచి జిలకకుంటతండా, కొత్తనందికొండ, మొల్కచర్ల, బంగారికుంటతండా, బాల్నెపల్లి, చిట్యాల, నల్లమెట్లతండా, నడిగడ్డ గ్రామాల ప్రజలు నిరంతరం మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వస్తుంటారు. వారికి ఈ గుంతలతో తీవ్ర ఇబ్బంది ఏర్పాడుతుంది. ఈ విషయంపై ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని వాహనదారులు పేర్కొంటున్నారు.

## నేడు డిండి మండలంలో ఎమ్మెల్యే పర్యటన

**డిండి :** మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో సోమవారం నిర్వహించే పెద్దమ్మ పండుగకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, మండలాధ్యక్షుడు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటారని వారు పేర్కొన్నారు.

## సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

**నల్లగొండ టౌన్:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ పేరును హైదరాబాద్‌లోని కోఠి మహిళా కళాశాలకు పెడతామని, ఆమె మనవరాలు శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమిస్తామని సీఎం ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం రజక సంఘం ఆధ్వర్యంలో క్లాక్‌టవర్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఆమంచి అంజయ్య, నాగిళ్ల మురళి, చిక్కుల రాములు, అక్కెనపల్లి లక్ష్మయ్య, చిలకరాజు వెంకన్న, చిలకరాజు యాదగిరి, సట్టు యాదగిరి, కనకయ్య, ఎలిజాల సత్తయ్య, నలపరాజు సైదులు, దుర్గయ్య, చిక్కుల శంకర్ దామర వేణు, దామునూరు శ్రీనివాస్, దూదిగామ సత్తయ్య, ఎలిజాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..**

**నల్లగొండ టూటౌన్ :** కోఠి ఉమెన్స్ కళాశాలకు చాకలి ఐలమ్మ పేరు పెట్టడం, ఆమె మనవరాలు శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమిస్తామని చెప్పడంపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫ్లెక్సీకి రజక సంక్షేమ సంఘం, రజక భవన్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పాలాభిషేకం నిర్వహించారు. ఆమంచి అంజయ్య, నాగిళ్ల మురళి, చిక్కుల్ల రాములు, అక్కెనపల్లి లక్ష్మయ్య, చిలకరాజు వెంకన్న, చిలకరాజు యాదగిరి, సట్టు యాదగిరి, పాల్గొన్నారు.